నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023

JANAGAON

పేజీలు : 12
PAGES



- భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ అధినేత..
- ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే అరూరి రమేశ్
- పెద్దసంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఎమ్మెల్యే పిలుపు
- గులాబీ శ్రేణుల్లో జోష్
- ఊపందుకున్న బీఆర్ఎస్ ప్రచారం

బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ ఈనెల 27న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. ఈ మేరకు సభా స్థలాన్ని ఎమ్మెల్యే అరూరి రమేశ్ శుక్రవారం పరిశీలించారు. కాజీపేట-ఉర్సు బైపాస్ రోడ్డులోని భట్టుపల్లిలో సభ నిర్వహణకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నారు. ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉండడంతో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో రెండో సారి సభకు జననేత వస్తుండడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. మరోవైపు ప్రచారంలో బీఆర్ఎస్ జోరు పెంచింది. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు పోతున్నది.

- వరంగల్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

IV

# 27న సీఎం కేసీఆర్ రాక



గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ భట్టుపల్లిలో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహణ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్



పెద్దమడూరులో మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## వైభవంగా సద్దుల బతుకమ్మ

8

- పెదమడూరు, ధర్మగడ్డతండాలో రెండు రోజుల ముందే వేడుకలు
- ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు
- అతిథిగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- తెలంగాణ సంస్కృతిని పరిరక్షించుకోవాలని పిలుపు

తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రతియేటా ఆనవాయితీ ప్రకారం దేవరుప్పుల మండలం పెదమడూరు, ధర్మగడ్డతండాలో రెండు రోజులకు ముందుగానే శుక్రవారం సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఆడబిడ్డలు తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మలతో ఆడిపాడారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరయ్యారు. మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

-దేవరుప్పుల, అక్టోబర్ 20

3లో

చీటకోడూరులో పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఘనస్వాగతం పలుకుతున్న ప్రజలు

## పల్లాకు అపూర్వ స్వాగతం



- బీఆర్ఎస్ అభ్యర్థి రాజేశ్వర్‌రెడ్డికి ప్రజల ఆదరణ
- జనగామ మండలంలో విస్తృత ప్రచారం
- కారు గుర్తుకు ఓటేయాలని నేతల విజ్ఞప్తి
- కాంగ్రెస్, బీజేపీ నుంచి భారీగా బీఆర్ఎస్‌లో చేరికలు



జనగామలో మాట్లాడుతున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

## అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

8

- సీఎం కేసీఆర్ పాలనలోనే సర్వమతాలకు సమప్రాధాన్యం
- ప్రజలు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి హ్యాట్రిక్ విజయం చేకూర్చాలి
- రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

2

- పోలింగ్ అధికారులు, సిబ్బందికి శిక్షణ శిబిరాలు
- ఎన్నికల కమిషన్ ఆదేశాలకనుగుణంగా ఏర్పాట్లు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య
- రాష్ట్ర ఎన్నికల అదనపు కార్యదర్శి లోకేశ్‌కుమార్‌తో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య